# శ్రీ రమణ జ్యోతి

సంపుటి-45 సంచిక - 9 హైదరాబాదు సెప్టెంబరు, 2025 పేజీలు - 52 రూ. 10/- సంవత్సర చందా : రూ. 100/-

# SRI RAMANA JYOTHI

Vol - 45 Issue - 9 Hyderabad September, 2025 Pages - 52 Rs. 10/- Annual Subscription Rs. 100/-



*BHAGAVAN SRI RAMANA MAHARSHI*



*ARUNACHALA HILL* (అరుణాచల గిరి)

స్మరణమా త్రముననె పరముక్తి ఫలద । కరుణామృ తజలధి యరుణాచ లమిది ॥

శ్రీ రమణ జ్యోతి
సెప్టెంబర్ 2025

**Sri Ramana Jyothi**
September 2025

ఈ సంచికలో ... IN THIS ISSUE ...

| | | | |
|---|---|---|---|
| 1. | డా॥ కే.యస్. గారి 133వ ప్రవచనం | రామదాస్ మూర్తి | 3 |
| 2 | పి.వి. శాస్త్రి | సరోజా ప్రసాద్ | 10 |
| 3. | కె.ఆర్.కె. మూర్తి | రవికృష్ణ శర్మ | 14 |
| 4. | కరైక్కల్ అమ్మాయార్ | ఫణిమాల | 17 |
| 5. | భగవాన్ భక్తులు - గోవులు | రమేష్ బాబు | 21 |
| 6. | అనుస్మరణీయులు శ్రీ పిమ్మరాజు రామ సుబ్బారావు | | 28 |
| 7. | A Real Sadhu | Dr K Subrahmanian | 30 |
| 8. | Ashtavakra Gita 40 | V Krithivasan | 39 |
| 9. | Alamelu Ammal | | 43 |
| 10. | Control of Mind Versus Destruction of Mind | Ramanananda Swarnagiri | 47 |
| 11. | When Death becomes Dead. | V Sivakumar | 49 |

## Events in Sri Ramana Kendram in September 2025

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 16th - Punarvasu Satsang - 6.30 - 7.30 p.m.
3. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
4. Bhagavan's Advent Day - 1st September. The same will be celebrated in the Kendram on the following Sunday - 7th Sept. from 9.00 a.m. - 12.00 noon

(పాఠకులు దయచేసి తమ ఫోన్ నంబరు,e- మెయిల్ అడ్రెస్, శ్రీ రమణకేంద్రం ఆఫీసుకు వెంటనే ఫోన్ చేసి తెలియజేయగలరు)

(Readers are requested to kindly intimate the Sri Ramana Kendram Office, their Phone Number and e-mail address)

© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.

**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# భగవంతుడు కోరేది నిష్కల్మష ప్రేమ

డా॥ కే.యస్. గారి 133వ ప్రవచనం

అనువాదం: రామదాస్ మూర్తి

శ్రీ బలరామ రెడ్డి గారు (శ్రీ రమణ మహర్షి చిరకాల భక్తులు, గొప్ప సాధకులు మరియు శ్రీ రమణాశ్రమ వాసి) తొందరగా పూర్తి ఆరోగ్యవంతులవుతారని మనమంతా ఆశిద్దాం. మరొక మాట. మన ప్రణాళిక విజయవంతమైనదంటే అది మీరందరూ నాకు ఎంతో సహాయ పడడంతో జరిగింది. అందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## హృదయంలో దేవాలయం

కంచి రాజ్యం యొక్క రాజు ఒక శివాలయాన్ని నిర్మించాలనుకుని విస్తృతమైన ఏర్పాట్లు చేశాడు. అక్కడే ఒక నిరుపేద బ్రాహ్మణుడు ఉండేవాడు. రాజు గారి సంకల్పం విన్న అతడు రాజు గారి గొప్ప అదృష్టాన్ని మెచ్చుకున్నాడు. తాను కూడా భగవంతునికి ఒక శివాలయాన్ని నిర్మించాలనుకున్నాడు. అలాగ సంకల్పించుకున్న ఆ బ్రాహ్మణుడు తన వద్ద అంత ధనం ఎక్కడిదని చింతించసాగాడు. అయినా సరే తాను గుడిని నిర్మించాలని నిశ్చయించుకున్నాడు. ఆ నిర్ధారణతో తన హృదయంలోనే ఆ దేవాలయాన్ని నిర్మించదలిచాడు.

మరొకవైపు రాజుగారు దేవాలయ నిర్మాణాన్ని మొదలు పెట్టారు కూడా. పూసలార్ ఆ బ్రాహ్మణుని పేరు. పూసలార్ కూడా

తన దేవాలయ నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నుడయ్యాడు. తనకు తానే ఈ రోజు ఆలయ పునాదులు, రాయి వేయబడుతుంది. ఆ ప్రక్క రోజు నుండి, ఈ రోజు ఈ పని, రేపు మరొక పని, అని అనుకుంటూ ఉండేవాడు. రాజుగారు అనుకున్న దేవాలయ నిర్మాణం పూర్తి అయ్యేందుకు ఒక సంవత్సరకాలం పట్టింది. ఇటు పూసలార్ మనసులో కూడా గుడి నిర్మాణం దాదాపు పూర్తి అయింది. తర్వాతి వారంలో విగ్రహ ప్రతిష్ఠ జరుపుతానని అనుకున్నాడు. ఇంచుమించు అదే సమయంలో రాజుగారు అర్చకుని రప్పించి విగ్రహ ప్రతిష్ఠాపన పై వారం జరగాలి. కుంభాభిషేకం కూడా చేయాలని చెప్పాడు. సరేనన్న అర్చకుడు ఒక తేదీని నిశ్చయించు కున్నాడు.

ముహూర్తం నిశ్చయించబడిన రాత్రి శివుడు రాజుగారికి స్వప్నంలో కనిపించి నీవు నిర్ణయించిన కుంభాభిషేకానికి నేను రాలేను, ఎందుకంటే అదే ముహూర్తానికి మరొక చోటికి వెళ్లాల్సి ఉన్నది. నా భక్తుడు ఒకడు నా ఆలయాన్ని నిర్మించాడు. అప్పుడు నేను అక్కడ ఉండాలి. నీవు మరొక రోజు ముహూర్తం పెట్టుకో అని అన్నాడు. అలాగే ఆ భక్తుని పేరు పూసలార్, ఫలానా చోట ఉంటాడు అని కూడా చెప్పాడు.

రాజు మెలకువ తెచ్చుకొని కలలో కనిపించిన దానికి ఆశ్చర్య పోయాడు. తన అధికారులని పిలిపించి ఎవరో నాకు తెలియకుండా నా రాజ్యంలో ఒక శివాలయాన్ని కడుతున్నారు. ఒక గ్రామంలో

పూసలార్ అనే వ్యక్తి ఆ పని చేస్తున్నాడట. వెళ్లి కనుక్కొని రండి, అన్నాడు. కానీ కాసేపటికి తానే స్వయంగా వెళ్లి చూచి రావాలను కున్నాడు. తాను ముహూర్తం పెట్టినప్పుడే అక్కడ విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందట, చూద్దామనుకొని ఆ గ్రామానికి వెళ్లాడు.

**కనిపించని గుడి**

అక్కడికి వెళ్ళిన రాజుకు ఆలయం ఆనవాళ్లు ఏవీ కనిపించ లేదు. గ్రామస్తులను "మీ గ్రామంలో క్రొత్తగా శివాలయం నిర్మించ బడుతున్నాదా" అని అడిగితే వాళ్ళు అలాంటిదేమీ లేదన్నారు. పూసలార్ అన్న పేరును జ్ఞాపకం తెచ్చుకున్న రాజు అలాంటివారు ఎవరైనా ఉంటే అతనిని పిలుచుకు రమ్మన్నాడు. అక్కడికి వెళ్ళిన తనను రాజు ప్రశ్నించినప్పుడు పూసలార్ తాను ఒక సాధారణ వ్యక్తినని ఎందుకు పిలువ నంపారు అని ప్రశ్నించాడు. "నిన్ను ఒకటి అడగాలనుకుంటున్నాను. నీవు ఏదో దాస్తున్నావు. నీవు శివాలయాన్ని నిర్మిస్తున్నావా? నాకు కలలో శివుడు ఆ సంగతి చెప్పాడు. నేను కుంభాభిషేకాన్ని నిర్ణయించిన ముహూర్తానికి అక్కడికి బదులు తాను స్వయంగా ఇక్కడికి వస్తానన్నాడు" అని రాజుగారు అన్నారు.

ఆ సంగతిని వినిన పూసలార్ ఏడవసాగాడు. "భగవంతుడా, మీరు చూపిన కరుణకు బదులుగా నేను ఏమి ఇవ్వగలను? రాజుగారు దేవాలయాన్ని బ్రహ్మాండంగా నిర్మించారు. నేను నీ గుడిని నా హృదయంలో మాత్రమే నిర్మించగలిగాను. నీవు రాజుగారు

నిర్మించిన దేవాలయానికి వెళ్ళకుండా అదే రోజు ఇక్కడికి కుంభాభిషేకానికి వస్తానన్నావట. ఎంత కరుణ నీకు'' అని తలచు కుంటూ విపరీతంగా దుఃఖపడసాగాడు. రాజుగారు కారణం ఏమిటని అడిగారు.

''ప్రభూ, నేను నిర్మించిన గుడి నా హృదయంలోనే ఉన్నది. నేను ఆలయాన్ని నిర్మించాలన్న కోరికతో కొన్ని నెలలుగా ఆ కార్యక్రమంలో ఉండి పూర్తి చేశాను. భగవంతుడు నామీద కృప చూపి, కుంభాభిషేకం జరపాలని నేను అనుకున్న రోజు మీరు నిర్ణయించిన రోజునే కావడం ఏదో యాదృచ్ఛికంగా జరిగింది. నేను ఎవడను, అతి నిరుపేద వ్యక్తిని'' అని విన్నవించుకున్నాడు. వెంటనే రాజు పూసలార్‌నకు పాదాభివందనం చేశాడు. ''నేను నా ధనంతో ఆలయాన్ని నిర్మించాను. కానీ నీవు నీ పరమభక్తితో శివాలయాన్ని నిర్మించావు. అందుకే శివుడు ఆ రోజు ఇక్కడికి వేంచేయాలి అని అనుకున్నాడు. నీ భక్తి ఎంతో గొప్పది. నీవు కుంభాభిషేకం జరిపిన తరువాత నేను మరొక రోజు మరొక ముహూర్తానికి కుంభాభిషేకం వాయిదా వేస్తాను'' అన్నారు.

## ఇల్లు కట్టడం ముఖ్యం కాదు

ఇలాంటి కథలను భగవాన్ ఎంతో ఇష్టంగా చెప్పేవారు. ఎవరైనా తమకు ఇలాంటి విషయాలు చెప్పినప్పుడు, ''అదేమిటి నీవు ఇల్లు కడుతున్నావా? ఎందరో ఇలాంటి పనులను ఎవరికీ చెప్పకుండా తమ హృదయాలలో నిర్మించుకుంటున్నారు. నీ

ధనంతో నీవు కట్టడం ముఖ్యం కాదు. భక్తి భావాలతో పనులు చేయడం ఎంతో ముఖ్యం. మనం ఎన్నో పనులను మనమే చేస్తున్నామని భావిస్తాము. యథార్థమైన భక్తి ఉన్న చోటనే అది ఎంత చిన్నది, అల్పమైనది అయినా సరే భగవంతుడు ఉంటాడు. కావలసినది హృదయపూర్వకమైన భక్తి, పాండిత్యం కాదు'' అని అనేవారు భగవాన్.

అందుకే గోపికలు ఆనందంగా ఉండడానికి అసలైన కారణం కృష్ణుని పట్ల వాళ్ల అనన్య భక్తి. వాళ్ళు వేదాలు, శాస్త్రాలు ఏవి ఎఱుగరు. కానీ వాళ్ళ పరిశుద్ధమైన భక్తి వల్ల శ్రీకృష్ణుడు వాళ్ళ మధ్యలో ఉండేవాడు. తాము ఎల్లప్పుడూ కృష్ణుని గురించి మాత్రమే ఆలోచిస్తూ ఉంటామని మరే ఇతర ఆలోచనలు ఉండవని గోపికలు చెప్పారు. ''నా పట్ల మీరు ఎంతో ప్రేమను కలిగి ఉంటారు. అందువల్ల మిమ్మల్ని ఎప్పుడూ విడవలేకపోతున్నా''నని కృష్ణుడు అన్నాడు. భక్తి అంటే ఇది. అది సాధారణమైనది. ఏ విజ్ఞానానికి సంబంధించినది కాదు. అందుకే మీరు తలచుకున్నప్పు డల్లా నేను వచ్చేస్తాను'' అని కృష్ణుడు అన్నాడు.

అందుకే, భక్తి భావనలో పూసలార్ నకు సంబంధించిన ఈ కథ ఎంతో ప్రధానమైనది. నీవు ఎంత సమర్పిస్తున్నావు అన్నది కాదు. ఏ సహృదయంతో భగవంతుని పట్ల భక్తి భావాన్ని ప్రదర్శిస్తావో, ఎంత భక్తితో చేస్తున్నావు, అన్నదే ముఖ్యం. నీ కోరిక ఫలించలేదని అనుకుంటే, మరి ఇంకెవరో నీకంటే ఎక్కువ పవిత్ర

భావంతో తమ హృదయాలలో భగవంతునికి దేవాలయం కడుతున్నారని అర్థం. అది కూడా మరింత ప్రేమ, మరింత భక్తి భావంతో యథార్థ మైన కట్టడ సామగ్రి లేకుండా నిర్మిస్తున్నారని అర్థం. భగవాన్ దీని గురించి విశదీకరిస్తూ ''ప్రేమతో భగవంతునికి - పత్రం, పుష్పం, ఫలం, తోయం సమర్పిస్తే చాలు. ఏదీ లేకున్నా కేవలం నీరు సమర్పించినప్పటికీ అది చాలు. నీకు అసాధ్యమైనది భగవంతుడు ఎప్పుడూ కోరడు'' అని చెప్పారు.

**సర్వం ఈశ్వరునిదే!**

ఇంతకూ మనం భగవంతునికి సమర్పించేది ఏముంటుంది? ఆయన మనకు ఇచ్చినదే మళ్లీ ఆయనకు ఇవ్వ చూస్తాం. **'ఈశావాస్య మిదగ్గు సర్వం'**. ఈ విశ్వం మొత్తం భగవంతునితో నిండి ఉన్నది. మనది అనడానికి ఏమీ లేదు. భగవంతునికి ఏదైనా సమర్పిస్తున్నామనుకుంటే ఆయన ప్రసాదించిన దానిలో కొంచెము ఇస్తున్నామన్న మాట. ఆలయాన్ని నిర్మించమని లేదా గొప్ప దానధర్మాలు చేయమని భగవంతుడు కోరడు. నీ శుద్ధమైన మనస్సు మాత్రమే ఆయనకు కావలసినది. దానితోనే నిన్ను ఆయన పూర్తిగా స్వాధీన పరుచుకుంటాడు. అలాగ జరిగిన వెంటనే నీవు భగవంతుని పరమవుతావు. ఆ తరువాత నేను, నాది అన్నది ఉండదు. భగవంతుని స్వాధీనమైన తర్వాత, శరణాగతిని చెందిన వెంటనే, భగవంతుడు నీకు శాశ్వత ఆనందాన్ని ప్రసాదిస్తాడు. ప్రతిదీ ఆయన అభిమతమే అన్న భావన నీలో కలుగుతుంది.

అందుకే భగవాన్ ఎప్పుడూ ‘‘ఓ అరుణాచలా! నేను నిన్ను ఏమీ అడగను. నీవు నన్ను స్వాధీన పరుచుకున్నావు. మంచి, చెడు అన్నది ఏదీ నాకు లేదు. సర్వస్వం నీ స్వాధీనం చేశాను. వ్యక్తిత్వ భావన ఇప్పుడు నాలో లేదు. ఓ అరుణాచలా! నిన్ను ఒకటే కోరుతాను, నీ పాదపద్మాల పట్ల అనంతమైన ప్రేమను నాలో కలుగ నివ్వు. నా అంతట నేను భగవంతుడిని ప్రార్థించలేను. అది జరిగేలాగా నీవే చేయాలి. నిన్ను నేను ప్రేమించునట్లు చేయి. అరుణాచలా, అది ఒకటే నా కోరిక’’ అని అనేవారు.

******

# భగవాన్ నా జీవితంలోకి ఎలా వచ్చారు?

## పి.వి. శాస్త్రి

శ్రీ రమణాశ్రమ ప్రచురణ Fragrant Petals లోని వ్యాసానికి స్వేచ్ఛానువాదం

సరోజా ప్రసాద్

సమాధి మీద చెక్కిన తేదీని మార్చడమా, హృదయంలో పరివర్తన తీసుకురావడమా? ఏది గొప్ప?

1945 మే నెలలో నా పెద్ద కుమారుడు 23 ఏళ్ళ వయస్సులో అకస్మాత్తుగా మరణించాడు. అతనికి అప్పటికే వివాహమైంది, భక్తి పరుడు. ఆ దుస్సంఘటనతో తల్లడిల్లిపోయాను. ఈ దుఃఖం నుండి నేనిక ఎన్నటికీ తేరుకునే అవకాశం కనిపించలేదు. కొంతకాలం పాటు నేను లౌకికంగా చేయాల్సిన పనులన్నీ వదిలేశాను. తరువాత ఎందుకోగాని, రమణాశ్రమం వెళ్లాలనిపించి, కుటుంబ సమేతంగా అక్కడికి వెళ్లాను. సాధారణంగా అటువంటి పరిస్థితులలో, ఆశ్రమానికి వెళ్ళేవారు దుఃఖం నుండి బయటపడాలనో, మనశ్శాంతి కోసమో వెళ్తారు. కాని, నేను, నా భార్య అక్కడికి వెళ్ళింది అందు కోసం కాదు. మరణించిన సాందీపని కుమారుడిని శ్రీకృష్ణుడు బ్రతికించినట్లుగా, భగవాన్ శ్రీ రమణుల మహిమతో మా అబ్బాయి తిరిగి వస్తాడనే వెర్రి ఆశతో అక్కడికి వెళ్ళాము. అందుకోసం, ఏ త్యాగం చేయడానికైనా సిద్ధపడ్డాము.

ఉదయం 11 గంటలకు హాలులో ప్రవేశించాము. ఎలాగైనా సరే, మా అబ్బాయి మాకు దక్కాలని భగవాన్‌ను ప్రాధేయపడా

లన్నది మా సంకల్పం. ఇంత పట్టుదలతో వెళ్ళిన మాకు తీరా అక్కడికి వెళ్ళాక నోరు పెగలలేదు. భగవాన్ భోజనానికి లేచారు. అక్కడ ఉన్నవారందరూ బయటకు వెళ్ళిపోయారు. మేమిద్దరం మౌనంగా కూర్చుండిపోయాము. తరువాత, మా బసకు తిరిగి వెళ్లి, మధ్యాహ్నం మళ్ళీ ఆశ్రమానికి వచ్చాము. అప్పుడూ అదే పరిస్థితి ఎదురైంది. ఆ విధంగా ఎనిమిది రోజులు గడిచాయి. మా కుమారుడికి ప్రాణభిక్ష పెట్టవలసిందిగా భగవాన్ ను గట్టిగా ప్రార్థించాలని ఉదయం, మధ్యాహ్నం విడవకుండా వారి సమక్షంలో కూర్చునేవాళ్ళం కాని, నోట్లోనుండి ఒక్క మాట కూడా వచ్చేది కాదు. చివరికి ఎనిమిదవ రోజు సాయంకాలం హాలులోంచి బయటకు వచ్చి, మనం వచ్చిన పని విఫలమైంది కనుక, ఇక్కడ ఉండడం అనవసరమని నిశ్చయించుకున్నాము. మరుసటి రోజు ఉదయాన్నే తిరిగి వెళదామనుకున్నాము. ఆ సమయంలో, సుబ్బారావు అనే పెద్ద మనిషి కలిశాడు. ఆయన బహుశా నెల్లూరులో ఇది వరకు ప్లీడరుగా చేశారట. తిరువణ్ణామలై వచ్చి ఆశ్రమంలోనే భక్తుడిగా స్థిరపడ్డాడు. "మీ సమస్య ఏమిటి?" అని అడిగాడాయన. నేను మా కథంగా చెప్పాను. భగవాన్ సన్నిధిలో ఉన్నంతసేపూ మనశ్శాంతిగా ఉన్నా, హాలునుండి బయటకు వచ్చేసరికి దుఃఖంతో గుండె బద్దలవుతోందని చెప్పాను. మా కోరిక భగవాన్‌కు విన్నవిద్దామంటే, నోరు పెగలడం లేదని కూడా చెప్పాము.

మరుసటి రోజు మమ్మల్ని భగవాన్ వద్దకు తీసుకు వెళ్లి, పరిచయం చేస్తానని మాట ఇచ్చాడు సుబ్బారావు. అదే విధంగా

పరిచయం చేశాడు కూడా. మా దుఃఖం గురించి చెప్పి, ఈ బాధ నుండి మీరే ఉపశమనం కలిగించాలని ప్రార్థించాడు. అంతా విన్న భగవాన్ తల పంకించి "సరి సరి" అన్నారు. అయినప్పటికీ, మేము మా మనస్సులో కోరిక ఏమిటో నోరు తెరచి అడగలేకపోయాము. అక్కడే మౌనంగా కూర్చోక తప్పలేదు. ఈ ప్రయత్నం కూడా విఫలం కావడంతో ఇక ఆ సాయంకాలం బయలుదేరాలని నిర్ణయించుకున్నాము. కాని, రమణులు వెళ్ళనిస్తేనా? ఎందుకో, ఆశ్రమం వారు ప్రచురించిన పుస్తకాలేవైనా కొనుక్కోవాలనిపించి, పుస్తక విక్రయ శాలకు వెళ్లాను. అక్కడ పనిచేస్తున్న వ్యక్తి ధ్యానంలో ఉన్నాడు. వెంటనే కనులు తెరచి, లోపలికి రమ్మన్నాడు. ఆయన అడిగిందే తడవుగా, నేను మా కథంతా ఏకరువు పెట్టాను. మీ అబ్బాయికి ప్రాణభిక్ష పెట్టడం మహర్షికి అసాధ్యమేమీ కాదని, అయితే, మీ అబ్బాయి భక్తి తత్పరుడు కాబట్టి, ఉత్తమ లోకాలకు వెళ్లి ఉంటాడని, తిరిగి భూమిపైకి రావడానికి ఇచ్ఛగించక పోవచ్చునని చెప్పాడాయన. "లేదండి, మేమంటే వాడికి ప్రాణం, వాడంటే మాకు ప్రాణం. తప్పక వస్తాడ'న్నాను నేను. అప్పుడాయన ఇంకొక ప్రశ్న వేశాడు.

"భగవాన్ ఆ అబ్బాయికి ప్రాణభిక్ష పెట్టి, బ్రతికిస్తారనే అనుకోండి. తరువాత మీరిద్దరూ మరణిస్తే ఏమిటీ చేయడం?" అని. ఈ ప్రశ్నతో మమ్మల్ని క్రమ్ముకున్న భ్రాంతి చెదిరిపోయింది. మా అబ్బాయిని తిరిగి బ్రతికించుకోవాలన్న మా ప్రయత్నం ఎంత

వెఱ్ఱితనమో అర్థమయింది. ఆ పుస్తకాల స్టాలులో మాతో మాట్లాడింది అక్కడి ఉద్యోగి కాదని, సాక్షాత్తు భగవానులే అతని ద్వారా మాట్లాడారని విదితమైంది.

మా అబ్బాయిని బ్రతికించుకోవాలన్న వెఱ్ఱి ప్రయత్నంతో పాటు, ఆశ్రమం నుండి బయలుదేరాలన్న ఆలోచన కూడా విరమించుకున్నాము. మా దగ్గర ఉన్న సొమ్ము పూర్తిగా నిండుకునే వరకు మరో పన్నెండు రోజులు అక్కడే ఉండిపోయాము. ఈ మిగితా రోజులు ఆశ్రమంలో ఉన్నది కేవలం మనశ్శాంతి కోసమే. శ్రీ భగవాన్ మాతో ''సరి సరి'' అనడంలో ఆంతర్యం గురూపదేశం గానే భావించాలి. మా పట్ల వారు చూపిన కరుణ, అనుగ్రహం, మమ్మల్ని ఆవరించిన దుఃఖాన్ని నిశ్శబ్దంగా పారద్రోలి, మనశ్శాంతి చేకూర్చాయి. ఆ అనుగ్రహమింకా మమ్మల్ని వీడలేదు. మేము కోరుకున్నది అడగనూ లేదు, నిరాశా, నిస్పృహలతో ఆశ్రమం విడిచి వెళ్లనూ లేదు. అంతా భగవాన్ కృప. మమ్మల్ని అనుగ్రహించి, సన్మార్గం చూపారాయన. భగవాన్ భక్తులందరూ తెలుసుకోదగిన అసాధారణ అనుభవం మాది.

******

# భగవాన్ జీవితం నుండి పాఠాలు

## కే.ఆర్.కే. మూర్తి

శ్రీ రమణాశ్రమ ప్రచురణ Surpassing Love and Grace లోని వ్యాసానికి స్వేచ్ఛానువాదం

అనువాదకులు: రవికృష్ణ శర్మ

మన భగవాన్ పాక శాస్త్రంలో సిద్ధహస్తులు. వారు కూరగాయలను తరిగేవారు, పిండి రుబ్బేవారు మరియు వివిధ రకాల వంటకాలను తయారు చేసేవారు. కూరగాయలు లేదా పండ్లలోని వివిధ భాగాలను ఎలా ఉపయోగించాలి అనే విషయంలో వారి సలహాలు ఎంతో ఉపయుక్తమైనవి మరియు వెలకట్టలేనివి. వారు చాలా పొదుపు గల వ్యక్తి మరియు తమ వద్దకు వచ్చిన దేనినైనా ఎలా ఉపయోగించుకోవాలో తెలిసినవారు.

ఒకసారి ఉల్లిగడ్డలు, ముల్లక్కాడలు, క్యారెట్ వంటి ఆహార పదార్థాలను సంప్రదాయ కుటుంబాలలోని వారు స్వీకరించరు అనే దానిని గురించిన సంభాషణ వచ్చినప్పుడు, శ్రీ భగవాన్ దీనిని గురించి వివరిస్తూ 'అవి శరీరానికి మంచి చేస్తాయి కాని మనస్సుకు మంచిని చేకూర్చవు' అని అన్నారు. అవి శరీరములోని రక్తాన్ని శుద్ధి పరచవచ్చు మరియు శరీరానికి బలవర్ధకం కావచ్చు కాని, అవి మనస్సులో ఉద్వేగాలను, ఉద్రేకాలను రేకెత్తించుతాయి. అందువల్ల అవి మనస్సును శుద్ధి పరచడానికి ఉపయోగపడవు అని అన్నారు.

అలానే సంప్రదాయ వాదులలో ఒక అలవాటు ప్రబలంగా ఉన్నది. అదేమిటంటే, పుణ్య క్షేత్రాలకు వెళ్ళినప్పుడు తమకు

ఇష్టమైన ఏదో ఒక పండునో లేక దినుసునో లేక ఆహార పదార్థాన్నో జీవిత పర్యంతం త్యజించడం. ఒక రోజున, ఒక భక్తుడికి మామిడి పండు ముక్కను ఇవ్వబోతే, పై కారణాన్ని తెలిపి స్వీకరించలేదు. ఇది గమనించిన శ్రీ భగవాన్ - 'తమ వద్దకు వచ్చిన దానిని స్వీకరిస్తూ, లేని దానిని గురించి వెంపర్లాడక పోవడమనేదే ఉత్తమమైన త్యాగము' అనే వ్యాఖ్యను చేశారు.

ఒకసారి శ్రీ భగవాన్ 'ఎవరికైనా కనుక తమ శరీర తత్వానికి అనుకూలించని ఆహార పదార్థం ఉంటే, దానిని వదిలివేసి దానికి బదులుగా తమ శరీరానికి అనుకూలించే ఆహార పదార్థం తీసుకోవడం మంచిది అని చెప్పి, అయితే శరీరాన్ని మరియు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచుకోవడం మాత్రమే ప్రధానం కారాదు, ఎందుకంటే అది మనకు ప్రధాన అంశం కాదు కనుక' అని అన్నారు.

ఆహార పదార్థాలను అందరికీ సమంగా వడ్డించే విషయంలో ఎప్పటికీ రాజీపడేవారు కాదు. తమతో పాటు భోజనశాలలో కూర్చున్న ఇతరులకు కూడా సమంగా పంచకుండా, ఏ పదార్థమయినా వారికి ఇవ్వజూపితే అందుకు అంగీకరించేవారు కాదు. అందరికీ పంచిన తరువాత చివరగా మిగిలిన దానిని వారికి పెడితే అప్పుడు వారు సంతోషముగా అంగీకరించేవారు. ఎంత రుచికరమైన పదార్థాన్నయినా లేక ఖరీదు కలిగిన పదార్థాన్నయినా అతి తక్కువ మొత్తంలో తీసుకోవడమే వారికి నచ్చేది. అసాధారణమైన పరిస్థితులు ఏర్పడిన సందర్భాలలో కూడా నాణ్యత కలిగిన ఆహార పదార్థాన్ని వారికి వడ్డించాలని అనుకున్నా, అది అందరికీ సమానంగా పంచకపోతే అంగీకరించేవారు కాదు. వారు

ఏర్పరచుకున్న ఎన్నో నియమాలలో ఈ నియమాన్ని చాలా కఠినంగా పాటించేవారు.

దక్షిణ భారతదేశంలోని వివిధ భాషలలో మాట్లాడేవారందరూ కూడా తమ స్వంత ఇంట్లోనే ఉన్నట్లుగా భావించే విధంగా, వారి భాషలలోనే మాట్లాడేవారు లేదా వ్రాసేవారు శ్రీ భగవాన్. సున్నితంగా ఉండే భాషాపరమైన అవరోధాలను దాటడానికి గొప్ప పరిశ్రమ చేయాలి. తోటి భాషల యందు ఏర్పడే అర్థం లేని భేషజాలను ప్రక్కనపెట్టి ఆ భాషలలో వెలువడిన గొప్ప కథనాలను అభినందించడానికి ఎంతో కృషి చేయాలి. ఎవరైతే తమ మాతృ భాషనే కాక, ఒకటో లేదా రెండో ఇతర భాషలను నేర్చుకొని ఆ ప్రాంతాలను వెళ్లి జీవిస్తారో అటువంటి వాళ్లకు తమ దృష్టి కోణాన్ని విస్తృత పరచుకునేందుకు మరియు ఇతరుల హృదయాలను అర్థం చేసుకునేందుకు గొప్ప అవకాశాలు ఉంటాయి. మొదట్లో భాషా పరమైన అనుబంధాలలో కొంత ఇబ్బంది ఉన్నా అవి ఎక్కువ కాలం మనలేవు. ఒకే విధమైన మనస్తత్త్వం కలవారు, వారి వారి మాతృభాషలు వేరైనా కలసి మెలసి తిరుగుతారు. ఈ విషయంలో శ్రీ భగవాన్ ఆరాధింపదగిన వారు. ఎందుకంటే, వివిధ భాషలలో ప్రావీణ్యం సంపాదించడానికి వారు ఎంతో శ్రమించారు. అలానే భక్తుల సౌకర్యార్థం వారి వారి భాషలలోనే సందేశాలను వ్రాసేవారు. ఇది రాబోయే తరాలలోని భక్తులను ప్రభావితం చేసి ఆ మార్గంలో (వివిధ భాషలయందు ప్రావీణ్యం సంపాదించటంలో) విశేష కృషి చేసేందుకు ఒక దివ్యమైన ఉదాహరణగా నిలుస్తుంది. దానివల్ల విశ్వ సౌభ్రాతృత్వం వెలసిల్లి ఒకరినొకరు బాగుగా అర్థం చేసు కోవటంలో ఉపయోగపడుతుంది.

# పరమేశ్వరునియందు నాయనార్ల భక్తి
# కరైక్కాల్ అమ్మయార్

**ఫణిమాల**

చోళదేశంలో కరైక్కాల్ అనే గ్రామంలో వైశ్యకులంలో ధనదత్తుడు అనే వర్తకుడు, అతని భార్య పరమేశ్వరుని పట్ల అనన్య భక్తితో జీవితాన్ని గడిపేవారు. జీవితంలో సకల ఐశ్వర్యములు ఉన్నప్పటికీ ధనదత్తుని జీవితంలో సంతానము లేకపోవుట ఒక తీరని లోటుగా మిగిలింది. ధనదత్తుడు, అతని భార్య పరమేశ్వరుని ఎన్నో సంవత్సరాలు ఆర్తితో ప్రార్థించగా, ఈశ్వర కృపచే వారిరువురికీ ఒక కుమార్తె జన్మించింది. ఆమెకు పునీతవతి అని నామకరణం చేశారు. పునీతవతికి మొదటి నుంచి శివుడన్నా, శివభక్తులన్నా ప్రీతి మెండుగా యుండేది. బాల్య దశలోనే ఈశ్వరుని పట్ల అనన్య భక్తిని అభ్యసించి పెరిగి పెద్దదైనది పునీతవతి. పెళ్లి వయస్సు రాగానే తండ్రి ఆమెకు తగిన యోగ్యుడ్ని వెతకటం ఆరంభించాడు.

కొంతకాలానికి పరమదత్తునకు ఇచ్చి వివాహము చేసి, తమకు ఆమె ఒక్కతే పుత్రిక అగుటచే తమ ఇంటి ప్రక్కనే ఒక పెద్ద మేడ కట్టించి, దంపతులను ఆ మేడలో కాపురముంచాడు ధనదత్తుడు. అల్లుడైన పరమదత్తుడు గూడా మంచి వ్యాపారి! పునీతవతి, భర్త ఐశ్వర్యానికి మిడిసిపడక, పరమేశ్వర ఆరాధనలో మరియు శివభక్తులను ఆదరించుచు కాలం గడిపేది. పరమేశ్వరుని స్తుతి కీర్తనాదులలో తనను తాను మరచిపోయేది.

ఒక రోజున పరమదత్తుడు తమ ఇంటికి రెండు మామిడి

ఫలాలను పంపించాడు. భోజనానంతరము తాను మరియు పునీతవతి ఆ రెండు మామిడి ఫలాలను ఆరగిద్దామనే ఆలోచనతో వాటిని పంపాడు. ఆమె ఆ పళ్ళను కడిగి శుభ్రపరుస్తుండగా ఒక శివభక్తుడు క్షుధార్తుడై గుమ్మం ముందుకు వచ్చాడు. అది భోజన వేళ అగుట చేత పునీతవతి ఆ రెండు పళ్ళలో ఒక పండును ఆ శివ భక్తునికి అర్పించింది. మధ్యాహ్నవేళ అయింది. భర్త పరమదత్తుడు ఆకలితో ఇంటికి భోజనానికి వచ్చాడు. పునీతవతి భర్తకు భోజనములో రెండవ మామిడిపండును వడ్డించింది. దానిని భుజించిన పరమదత్తుడు, "ఇది చాలా మధురంగా ఉన్నది! రెండవది గూడ విస్తరిలో వడ్డించమని అడిగాడు. పునీతవతికి ఏమి చేయాలో పాలు పోలేదు. ఏ సమస్య వచ్చినా పరమేశ్వరుని ప్రార్థించడం తప్ప మరొకటి తెలియని పునీతవతి పరమశివుని ధ్యానించుట మొదలిడింది.

పరమేశ్వరుడు కరుణించి వెంటనే ఆమె చేతిలో ఒక మామిడిపండు వచ్చునట్లు చేశాడు. ఆమె ఇదంతా పరమేశ్వరుని కృప అని యెంచి భర్తకు మామిడి పండును వడ్డించింది. భర్త దానిని గూడ భుజించి ఇది ఇంకాను విశేషముగా, మధురముగా నున్నది. ఈ లోకమునకు సంబంధించినట్లుగా తోచదు. ఈ పండు నీకెవరు ఇచ్చారు అని భార్యను ప్రశ్నించాడు. ఆమె జరిగినది అంతా భర్తకు చెప్పింది. పరమదత్తుడు పునీతవతి చెప్పింది నమ్మలేదు సరి కదా, "పరమేశ్వరుణ్ణి మరొక పండును నీకు అనుగ్రహించమని వేడుకో! అలా అనుగ్రహించబడ్డ పండును నా విస్తరిలో వేయుము" అని ఆదేశించాడు.

పునీతవతి శివుని ప్రార్థించింది. వెంటనే ఇంకో మామిడి పండు భర్త చూచుచుండగా ఆమె చేతిలోనికి వచ్చింది. దానిని భర్త చేతిలో పెట్టింది. భర్త చూచుచుండగా ఆ పండు మాయమైపోయింది. ఇదంతా గమనించిన పరమదత్తుడు ఆశ్చర్యచకితుడై పునీతవతి సాధారణ స్త్రీ కాదని, ఆమె దివ్యాంశ సంభూతురాలని గ్రహించి, ఆమెతో దాంపత్యం చేయడం పాపమని తలంచి విదేశ వ్యాపానికి వెళుతున్నానని ఆమెతో చెప్పి ఊరు విడిచి, పాండ్య దేశంలో ఒక పెద్ద పట్టణానికి వెళ్లాడు. అక్కడ వేరొక వైశ్య స్త్రీని పెండ్లాడాడు. ఒక కూతురు పుట్టింది. కుమార్తెకు పునీతవతి అని మొదటి భార్య పేరు పెట్టుకున్నాడు.

పునీతవతి బంధువులు ఆమె భర్త వేరొక పట్టణంలో ఉండుట చూచి ఆమెను పల్లకి ఎక్కించుకొని పరమదత్తుని పట్టణమునకు తీసికొని వెళ్లి పరమదత్తుని ఇంట చేర్చారు. పునీతవతిని చూడగానే పరమదత్తుడు, అతని రెండవ భార్య తన కుమార్తెతో పునీతవతి పాదాలపై పడి సవినయంగా నమస్కరించారు. అచట చేరిన బంధువులందరూ అతను ఆమెకు దూరముగా నుండుటకు మరియు ఇప్పుడు ఆమె కాళ్లపైబడుటకు కారణమేమని ప్రశ్నించారు. ఆమె సామాన్య స్త్రీ కాదని దేవతామూర్తియని, ఆమె మహిమ అచటనున్నవారికి తెలియకపోయినా తనకు తెలుసునని చెప్పాడు.

భర్త మానసిక స్థితిని అర్థము చేసికొని పునీతవతి ఈశ్వరుని, "పరమేశ్వరా బ్రతికినంత కాలము నీ అర్చన, కీర్తన చేయు విధముగా నన్ను అనుగ్రహించి నా శరీరం నీ కైంకర్యమునకు

వినియోగించు రీతిలో నాకు అస్తిపంజర శరీరమును దయ చేయుము'' అని ప్రార్థించింది. ఆమె అభ్యర్థన వెంటనే అనుగ్రహింపబడినది. ఆమె అస్తిపంజరం శరీరముతో శివ దర్శనార్థం కైలాసానికి బయలుదేరింది. కైలాసము సమీపిస్తుండగా, కైలాస పర్వత పవిత్ర భూమిని కాళ్ళతో స్పృశించరాదని ఉరముతో అంటే శిరస్సును ఆధారంగా చేసుకుని అరిచేతులను భూమి మీద ఆనించి కైలాసమును చేరుకున్నది.

పార్వతీ పరమేశ్వరులను దర్శించుకుని, ''నాకు పునర్జన్మ లేకుండునట్లు అనుగ్రహింపుము'' అని పునీతవతి వరం కోరుకున్నది. ''ఒకవేళ పునర్జన్మ తప్పనిసరి అయిన నాకు మీయెడల అచంచలమైన, నిర్మలమైన, శాశ్వతమైన, ఒడలు ఉప్పొంగు గాఢమైన భక్తి అనుగ్రహించండి'' అని పార్వతీపరమేశ్వరులను అభ్యర్థించింది. మిమ్ములను ఎన్నడు మరువకుండా, మీరు నృత్యము చేయునప్పుడు మీ పాదముల చెంతనుండి మిమ్ములను కీర్తించునట్లుగా అనుగ్రహ కృప నాపై నుంచండి!'' అని వేడుకొన్నది.

పరమశివుడు ఆమెకు అభయము ఇచ్చి దక్షిణ దేశంలో తిరువాలంగాడు అనే క్షేత్రానికి చేరుకొని అక్కడ నివసించుచూ నా ఆనందతాండవమును తిలకించుము అని పునీతవతిని ఆదేశించాడు. ఆమె తిరువాలంగాడు చేరి శివుని సన్నిధిలో, అంత్య కాలము వరకు శివుని కీర్తిస్తూ, చివరికి శివైక్యము నొందినది. 'కరైక్కాల్' అనే గ్రామానికి చెందిన ఈమెను కరైక్కాల్ అమ్మయార్ అని లోకులు వ్యవహరిస్తారు.

******

## అధ్యాయము - 5

# భగవాన్ భక్తులు - కోతులు

**శ్రీ రమణాశ్రమ ప్రచురణ** Bhagavan Ramana The Friend of all **లోని 5వ అధ్యాయానికి స్వేచ్ఛానువాదం**

రమేష్ బాబు

### 1. వానర ధ్యానము

కోతుల తాపసి-మొట్టైప్పెయన్

భగవాను స్కందాశ్రమము నుండి అరుణాచల పర్వత పాదంలో ఉన్న శ్రీరమణాశ్రమానికి వచ్చి స్థిరపడ్డారు. కొండ ఎక్కే శ్రమ తప్పినందున బహుళ సంఖ్యలో భక్తులు, సందర్శకులు వచ్చి భగవాను దర్శనం చేసుకొని ఆశీస్సులు పొందసాగారు. ఈ మార్పు వలన వారు తన జంతు సహచరుల కంటే మానవ భక్తులకు అధికంగా అందుబాటులోకి వచ్చారు. శ్రీ రమణాశ్రమంలో గది తలుపుల లోపల ఉండుట వలన, జంతు సహచరులు స్వేచ్ఛగా మానవ భక్తులు వచ్చినట్లు రాలేకపోవడం వారికి ఎంతగానో బాధ కలిగించింది. జాతి సంబంధం కారణంగా ఏ ఒక్కరు తన దర్శనాన్ని పొందకుండా తిరస్కరింపబడకూడదు అని భగవాను నొక్కి చెప్పేవారు. మానవ భక్తుల కన్నా జంతు సహచరులు భగవానుకు ఎంతో ప్రియమైనవని క్రమంగా, నిదానంగా ఆశ్రమవాసులకు, భక్తులకు అవగాహనకు వచ్చింది.

అరుణాచలం అడవులలో కోతి గుంపులో ఒక కోతి సామాన్యమైన కోతి - మొట్టైప్పెయన్.

ఒకసారి మొట్టెప్పెయన్‌ను కోతుల గుంపులో కొన్ని చులకన చేసి బాధపడేలా చేశాయి. అతను ఎంతో బాధపడి ఒంటరిగా అడవి లోపలికి వెళ్ళిపోయాడు. కొంతకాలం అక్కడ తపస్సు చేశాడు. శక్తివంతుడయ్యాడు. తిరిగి గుంపు ఉన్న చోటికి వచ్చి పెద్ద కొమ్మపై కూర్చుని దాన్ని ఊపివేశాడు. కోతులన్నీ గుమిగూడి చూశాయి. ఇంతకు ముందు మొట్టెప్పెయన్ను చులకన చేసి, బాధించిన కోతులన్నీ ఇప్పుడు ఆయన శక్తి చూసి వణికిపోయాయి. ఈ సంఘటన చెప్పి భగవాన్ కోతులకు తపస్సు సుపరిచితమే అన్నారు.

భగవాన్ విరూపాక్ష గుహలో నివసించే రోజుల్లో ఆ గుహ ముందు ఒక పెద్ద నీడనిచ్చే చెట్టు ఉండేది. ఒక కోతుల గుంపు అక్కడికి వచ్చి ఆ చెట్టు క్రింద కూర్చునేవి. అవి భగవాన్ ముందు చాలా నిశ్శబ్దంగా ధ్యానముద్రలో ఉన్నట్టుగా మౌనంగా, కదలిక లేకుండా కూర్చుని ఉండేవి. అప్పుడప్పుడు ఒకదాన్ని ఒకటి దువ్వు కుంటూ కూడా ఉండేవి. కొన్ని గంటల తరబడి అలా భగవాన్ ముందే కూర్చుని ఉండేవి. భగవాన్ తేలికైన మనస్సుతో ఆ కోతులతో పరస్పర చర్చ జరుపుతున్నట్టుగా ఉండేవారు. ఆ కోతులతో ధ్యానం విషయంలోనే కాకుండా కాసేపు భగవాన్ సరదాగా కూడా సమయాన్ని గడిపేవారు.

ఒకరోజు చాలా పెద్ద కోతుల గుంపు భగవాన్ దగ్గరికి వచ్చి ఎదురుగా కూర్చుని చాలా ప్రశాంతంగా ధ్యానం చేస్తున్నట్టుగా ఉన్నాయి. భగవానే ఆ అద్భుతమైనటువంటి కోతుల ధ్యాన దృశ్యాన్ని చూసి ఆశ్చర్యపోయారు. వాటి ఏకాగ్రతను వారు

ఎంతగానో అభినందించారు. అయినప్పటికీ వారు వాటిని సరదాగా ఎగతాళి చేసే విషయంలో మాత్రం సమయాన్ని కేటాయించారు.

భగవాన్ కోతులనుద్దేశించి ఓయ్! మీరంతా ఇక్కడ నా ముందు సమాధిలో కూర్చున్నారా? అని ప్రశ్నించారు. చాలా మంచిది! చాలా బాగా చేస్తున్నారు! మీరు ఎంత సేపు ఇలా కూర్చుంటారో నేను గమనిస్తాను. ఇలానే కూర్చోండి అన్నారు.

వారు చెప్పిన వెంటనే ఓ కోతి చాలా అస్థిమితంగా తన శరీర భాగాల్ని కదిలిస్తూ అసహనంగా ప్రవర్తించింది. వారు కళ్ళు తెరిచి చూశారు. అది కూర్చోవడానికి ఇష్టం లేనట్టుగా నటన చేస్తుంది. ఇక కూర్చోదు అని అర్థమయ్యింది. అప్పుడు భగవాన్ ఆ కోతి వంక చూస్తూ ఓయ్! ఎక్కడికి బయలు దేరావు. ఏ రాచకార్యాలు చేసి రాజ్యాలు జయించాలనుకుంటున్నావు. కూర్చో కదలకుండా, నన్ను చూడనీ, ఎంతసేపు కూర్చుంటావో అన్నారు భగవాన్.

భగవాన్ మాటలు వినగానే ఆ కోతి స్థిమితపడి ఎంతో శాంతియుతంగా కూర్చుంది - ఒక చిన్న కదలిక కూడా లేకుండా. భగవాన్ ఒక మాటతో చంచల బుద్ధి గల కోతులు సైతం ఎంతో శాంతంగా, ధ్యానం చేయగలిగాయి. అదే వారి విశిష్టత. అందుకే ఆయన మౌనముని - మౌనగని.

## 2. కోతుల కృతజ్ఞత

విరూపాక్ష గుహ

ఎండాకాలంలో ఒకరోజు భగవాన్ గిరి ప్రదక్షిణకు బయలు

దేరారు. వారి వెంట భక్తులు కూడా చాలా మంది ఉన్నారు. భగవాన్ గిరి ప్రదక్షిణ చాలా నెమ్మదిగా చేయాలని చెబుతారు. గర్భవతి యైన మహారాణిలాగా నడవాలంటూరు. వారితో గిరి ప్రదక్షిణం అంటే అదో వేడుక. ఒక్కోసారి ఒక రోజు కూడా పడుతుంది. ఒకానొక గిరి ప్రదక్షిణ సందర్భములో భగవాన్ భక్త బృంద సమూహాన్ని ఒక కోతుల గుంపు ఒక చెట్టు మీద నుండి మరో చెట్టు మీదికి దూకుతూ వారిని అనుసరిస్తూ రావడం గమనించారు. మధ్యాహ్నం ఒంటిగంట వేళ భగవాన్ తన భక్త బృందంతో పచ్చయ్యమ్మన్ కోవెల వద్దకు చేరుకున్నారు.

పచ్చయ్యమ్మన్ కోవెల కొండకు ఈశాన్య దిక్కున ఉన్న పురాతన దేవాలయం. సూర్యుడు తాపాన్ని పెంచుతున్నాడు. భక్తు లందరికీ ఆకలి, దాహం అధికంకాజొచ్చాయి. భగవాన్, భక్తుల పరిస్థితి చూచి ఆగి కొంత విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించారు.

వీరి వెంట, అనుసరించి వచ్చిన కోతులు వచ్చి వీరికి సమీపంలో చక్కని రంగుతో పండిన పళ్ళున్న నేరేడు చెట్టు ఎక్కాయి. అవి ఒక్కసారిగా కొమ్మలను బలంగా ఊపి క్రిందకు నేరేడు పండ్ల వర్షం కురిసేలా చేశాయి. ఆ తరువాత చెట్టు దిగి వెళ్ళి పోయాయి. ఒక్క నేరేడు పండు కూడా తీసుకోలేదు.

భగవాన్ భక్తులకు కోతులు తమ కొరకే పండ్లు రాల్చాయని అర్థమయింది. అందరూ ఆ నేరేడు పండ్లను ఎంతో అనుభూతితో ఆస్వాదించారు. వారి దాహం, ఆకలి కాస్త శాంతించింది. అదే

సమయంలో మట్టి కుండలలో కొందరు స్త్రీలు మంచి నీళ్ళు తెచ్చి వీరి దాహం తీర్చారు.

భక్తులంతా, విరూపాక్ష గుహ వద్ద భగవాన్ ఆతిథ్యం పొందిన కోతులు, ఈ విధంగా భగవాన్ పట్ల కృతజ్ఞతను చూపించాయని భావించారు. భగవాన్ ఏమీ చెప్పకుండానే, భగవాన్ భక్త బృందానికి సమయానికి తగిన సేవ చేయాలని వచ్చిన కోతి బృంద వృత్తాంతం హృదయానికి హత్తుకుంటుంది.

భక్తుల స్థితి తెలుసుకుని కోతులు రావడం ఎంతో ఆశ్చర్యకర సంఘటన. అలా ఎందుకు జరిగిందో ఎవరికీ తెలియదు. బహుశా అరుణాచలేశ్వరుడు తన బిడ్డ భగవాన్ మీద చూపించిన ప్రత్యేక శ్రద్ధ కాబోలు.

### 3. విభూతి మహిమ

1908లో అరుణాచలంలో ప్లేగు వ్యాధి వ్యాపించింది. భగవాన్ పచ్చయ్యమ్మన్ కోవెలలో ఉంటున్నారు. ఆ కోవెల చుట్టూ ఎన్నో చింత చెట్లున్నాయి. ప్రతి సంవత్సరం మునిసిపాలిటీ వారు చింతకాయలు కోసకునే హక్కును వేలం పాట ద్వారా నిర్ణయిస్తారు. ఎక్కువ ధరకు పాట పాడిన వారికి హక్కు లభిస్తుంది.

ఆ సంవత్సరం ఒక మహమ్మదీయ కాంట్రాక్టరు ఆ వేలం పాట దక్కించుకున్నాడు. ఆ చెట్ల కాయలు సంరక్షించుకోవాలని ఆ కాంట్రాక్టరు కాపలా కాయసాగాడు. కోతులను భయపెట్టి తరిమి వేయడానికి ఉండేలుతో రాళ్ళు విసిరేవాడు.

కోతులను భయపెట్టాలనే గానీ వాటిని గాయపరచి అపకారం చేయాలనేది అతని ఉద్దేశం కాదు. ఆ రోజు దురదృష్టవశాత్తు అతను ఉండేలు నుండి రాయి విసురగా అది వెళ్ళి ఒక కోతి తలకు బలంగా తగిలి ఆ కోతి చెట్టుమీద నుండి క్రిందపడి అక్కడికక్కడే చనిపోయింది.

క్రమంగా కోతి శవం దగ్గరకు కోతుల గుంపంతా చేరింది. అవి కోపంతో, దుఃఖంతో వాటి కీచు గొంతుకలతో పెద్దగా అరవ సాగాయి. అన్నీ కలిసి కోతి శవాన్ని తీసుకుని భగవాన్ సన్నిధికి చేరాయి. భగవాన్‌ని చూడగానే వాటికి దుఃఖం ఆగక పెద్ద పెట్టున ఏడుస్తున్నాయి. భగవాన్ హృదయం కరిగిపోయింది. భగవాన్ కన్నులనుండి బొట్టు బొట్టుగా కన్నీటి బిందువులు బుగ్గలపై జాలు వారుతున్నాయి.

క్రమంగా వాటి అరుపులు శాంతించాయి. ఆ ప్రదేశమంతా మౌన దుఃఖం ఆవరించి నిశ్శబ్దంగా మారింది. ఆ నిశ్శబ్ద మౌన వేళ భగవాన్ గళం ఇలా పలికింది. పుట్టిన ప్రతివారు గిట్టక మానరు. మీ ఆత్మీయుడు ఎవరి చేతుల్లో మరణించాడో అతడూ ఒక రోజున మరణించడం తథ్యం. ఇది సత్యం కాబట్టి మీరు దుఃఖించకండి. భగవాన్ మాటలకు ఆశ్చర్యంగా కోతులు శాంతించాయి. ఆ వానర శవాన్ని మోసుకుంటూ మౌనంగా విచారంగా వెళ్ళిపోయాయి.

రెండు మూడు రోజుల తరువాత ముస్లిం కాంట్రాక్టరుకు తీవ్రమైన అనారోగ్యం ఏర్పడింది. భగవాన్ కోతులతో మాట్లాడి ఓదార్చిన మాటలు ఆ నోటా ఆ నోటా ముస్లిం కాంట్రాక్టరు చెవిలో

పడ్డాయి. భగవాన్ తనను శపించారని ఆ కాంట్రాక్టరు భయపడ్డాడు.

అతను తన కుటుంబ సభ్యులను పిలిచి, జరిగిన సంఘటన వివరించి, తనకు భగవాన్ శాపం తగిలిందని అందుకే రోజు రోజుకు ఆరోగ్యం చెడిపోయి ఇప్పుడు నడవడానికి కూడా చేతగాని స్థితికి చేరుకున్నానని అంతా కలిసి కోవెలలో ఉన్న భగవాన్ వద్దకు వెళ్ళి తనను క్షమించి శాపాన్ని ఉపసంహరించవలసినదిగా ప్రార్థించండి అని కోరాడు. వారంతా ముక్తకంఠంతో నిజమే నీకు శాపమే తగిలింది. ఎలాంటి వాడివి ఎలా అయిపోయావు. మేము వెళ్ళి వారిని ప్రార్థించి నిన్ను చావు నుండి కాపాడమని వేడుకుంటాము అని అన్నారు. బంధువులంతా కలిసి భగవాన్ వద్దకు వచ్చి అయ్యా మీ శాపం వలన ఆయన మృత్యుముఖంలో ఉన్నాడు. దయతో మీరు ఆశీర్వదించి విభూతి ఇస్తే గానీ కోలుకోడు, ఆయన కోసం విభూతి ఇవ్వండి'' అని ప్రార్థించారు. భగవాన్ మౌనంగా వారి మాటలు విన్నారు. స్వచ్ఛమైన చిరునవ్వు నవ్వి మీరు పొరబడుతున్నారు. నేను ఎవరినీ శపించను, ఆశీర్వదించను. ''నేను పుట్టిన ప్రతి జీవి గిట్టక తప్పదు'' అన్న సామాన్య సత్యాన్ని ఆ రోజు కోతులకు చెప్పి పంపించాను. నేను ఎవ్వరికీ విభూతి ఇవ్వను. మీరు ఇంటికి వెళ్ళి ఒంటరిగా ఉన్న ఆ రోగికి ముందుగా మందులు ఇతర ఉపచారాల విషయం చూడండి అన్నారు. కానీ వారు స్వామీ! మీరు విభూతి ఇస్తే తప్ప ఇక్కడ నుండి కదలము అని భీష్మించి కూర్చున్నారు. విభూతి ఇస్తే తప్పవారు కదలరు అని భగవాన్‌కు అర్థమైంది. (సశేషం)

# అనుస్మరణీయులు
# శ్రీ పిమ్మరాజు రామ సుబ్బారావు

(గత సంచిక తరువాయి)

శ్రీ సుబ్బారావుగారు హైదరాబాద్ లోని రాంనగర్‌లో సాయి నికేతన్ అనే విద్యాసంస్థను ఏర్పాటు చేసి చుట్టు ప్రక్కల ఉన్న పిల్లలందరితో హిందీలో ప్రాథమిక, మాధ్యమిక పరీక్షలు వ్రాయించటం, అలానే రేడియో కేంద్రంలో బాలానందం అనే ప్రోగ్రాంలో వారు పాల్గొనే విధంగా చేయటం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేసేవారు.

'ఇక చదువు రాదు' అని తమ పిల్లలను వదిలి వేసిన తల్లి తండ్రులను కలసి, వాళ్ళ పిల్లల్ని తన ఇంటికి తీసుకొని వచ్చి, వాళ్లకు చదువు చెప్పి, వాళ్ళ చేత ప్రైవేట్‌గా పరీక్షలు వ్రాయించి వాళ్ళు పాస్ అయ్యే విధంగా వాళ్ళను ట్రైన్ చేసేవారు. ఆ తరువాత వాళ్లకు ఉద్యోగాలు వచ్చే విధంగా కూడా సహాయం చేసేవారు. వారి శ్రీమతి రాధమ్మ గారిని చదరంగం ఆటలో నిష్ణాతులను చేసి, జాతీయ స్థాయి క్రీడాకారిణిగా తీర్చిదిద్దారు. అలానే వారి పిల్లలను చదరంగంలో రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. ఇతరుల ఆనందంలో తమ ఆనందాన్ని చూసుకొనేవారు సుబ్బారావుగారు.

రాధమ్మ గారు జమీందారుల కుటుంబం నుండి వస్తే, సుబ్బారావు గారు వారాలు చేసుకొని బ్రతికిన వారు. సుబ్బారావు గారు మరియు రాధమ్మ గారి అన్నయ్య ఇద్దరూ సన్నిహిత స్నేహితులు. రాధమ్మ గారి అన్నయ్యే సుబ్బారావు గారితో రాధమ్మ గారి వివాహం జరిపించారు. సుబ్బారావు గారు ఒకానొక రోజున

రాధమ్మ గారితో ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేస్తాను అంటే, రాధమ్మ గారు అలానే అన్నారు తప్ప ఎందుకు ఉద్యోగ విరమణ చేస్తారని కానీ, కుటుంబం ఎలా గడుస్తుందని కానీ ప్రశ్నించలేదట. కుటుంబం ఎలా గడుస్తుందని ఎవరైనా సుబ్బారావు గారిని అడిగితే, ట్యూషన్లు చెప్పుకొంటాను అని చెప్పి స్థాపించిన సంస్థయే సాయి నికేతన్ అనే విద్యా సంస్థ. వారి దగ్గర చదువుకొన్న పూర్వ విద్యార్థులే తమ పిల్లలని మరియు ఇతర పిల్లలని వీరి వద్ద చదువుకోవటానికి పంపించేవారు. అలా అనతి కాలంలోనే ఒక విద్యా సంవత్సరానికి గాను 600 మంది విద్యార్థులకు పైన వీరి సంస్థలో చదువు నేర్చుకోవటానికి (ట్యూషన్ కు) చేరేవారు. ఆ సంస్థలో చేరిన పిల్లలందరినీ ఎంతో ప్రేమతో చూసుకొనేవారు శ్రీ సుబ్బారావు గారు. కాస్త చదువుకొన్న స్త్రీలను మరియు ఇంజనీరింగ్ విద్యార్థులను సిబ్బందిగా నియమించేవారు. స్త్రీలను ఎందుకు చేర్చుకొనేవారంటే, వారు వారి కుటుంబానికి భారం కాకుండా ఉండాలనేది సుబ్బారావు గారి అభిప్రాయం. వారి ఖర్చుల వరకైనా వారు సంపాదించుకొంటే వారి కుటుంబ భారం కొంతైనా తగ్గుతుందనేది వారి అభిప్రాయం. అలానే ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపాధికల్పన ఎందుకు కల్పించేవారంటే, వాళ్ళు వాళ్ళ తల్లితండ్రులను పాకెట్ ఖర్చుల కొరకు అడగకుండా ఉండేందుకు. సాయినికేతన్‌లో పనిచేసే వారందరికీ ప్రతినెలా ఒకటవ తారీకునే జీతాలు ఇచ్చేవారు. ఆ నియమం బయట వాళ్ళ కొక్కళ్ళకే కాదు. తన కుటుంబసభ్యుల విషయంలో కూడా అలానే చేశారు. (సశేషం)

## A Real Sadhu

Dr K Subrahmanian

*Vedaantavaakyeshusadaaramantah*
*Bhikshaannamatrena cha tushtimantah*
*Vishokavantahkaranaikavantah Kaupinavanthah*
*Khalu Bhagyavanthah*

We all want to be happy, and each one is seeking happiness in his own way. We think we will get a lot of happiness when we have a lot of money; some think that they will get a lot of happiness when they acquire a lot of knowledge, while others think they will get a lot of happiness if they become famous. Some people think that they will get happiness from their wife, husband or children or by doing a variety of things. We earn a lot of money in order to make ourselves and our family happy. But one day, we suddenly find that our money has not given happiness to the members of the family because they feel that we have been too busy to spend time with them. Your son or daughter may accuse you of neglecting them without understanding that there were many things you denied yourself so that they could be happy. They turn hostile, and much to your surprise, even start to dislike you.

We cannot give happiness to another person through money, and we can't make ourselves happy through name, fame, power and position. The Prime Minister or the President may have all the things he wants, and yet, he can be unhappy. So, what does he do? He goes to a person –

like a *sadhu* or a Shankaracharya - who does not have anything. But even a *sadhu* may have problems. You become a *sadhu* to get peace of mind, but as more and more people come to you, you try to have control over them by telling them what to do. When what you say becomes true, your fame spreads, and the result is that your ego grows! You tell people that you will do *puja* or *japa* for them so that they can get various things. Is this possible? Can anyone truly change the course of events?

You may meet a magician who says he will create a mango out of nothing. He covers his basket, waves his colourful wand a couple of times, and then, when he uncovers the basket, you see a mango plant. You are astonished by all the things he does, and you think he is extraordinary. But this same man, at the end of the show, asks everyone for money. Since this is a daily occurrence, you are not surprised by it. Those who want to impress you with their powers are also ultimately seeking something.

We talk about the extraordinary powers of Sri Rama, Krishna and so on, but they too, like us, had problems. Then, why do we talk about them? We talk about them because we want to learn how to face problems the way they did. Any person telling us that we will not have problems in this life if we do *puja*, *japa* and *dhyana*, should be avoided. Unfortunately, because of our weak minds, we believe them for some time, and then when problems plague us, we feel cheated. What we must realise is that we are the culprit, for we cheated ourselves into believing the impossible.

A real *sadhu* is one who will give us strength to face our numerous problems; during times of turmoil, he will give us *shanti*. When we do *dhyana, puja* and *japa* with total conviction, we will get a peace which will give us the required strength to face all problems. We will then not complain to God about the problems we have. No human being can ever be free of problems, and the marvellous thing about Bhagavan is that he never said that we would be free of them if we remained devoted to God. We will have problems, but they will not affect us. Instead of worrying about them, we will spend our time trying to find solutions; we may be successful at times, at other times, we may fail. Irrespective of the outcome, we will experience tremendous peace. This is why those who have money and power go to those people who have nothing - the real *sadhus*.

*Kaupinavanthah khalubhagyavantah*

These are not people who are fashionably dressed; they wear only a loin cloth.

